జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 9 ఏప్రిల్ 2026 పేజీలు : 14


2 లో..

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన




# పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

రూ. కోటి 91 లక్ష తో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు.

ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రూ. 50 లక్షల వ్యయంతో మౌలిక సదుపాయాలు, డాక్టర్లను ఏర్పాటు..

పట్టణ ప్రజలకు ఆరోగ్య కేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది..

మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

హెచ్పీవీ వ్యాక్సిన్ ను అందరు సద్వినియోగం చేసుకోవాలి..

పేదలకు మెరుగైన వైద్యం అందించాలి..

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా బుధవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్కలో కోటి కేంద్రాన్ని ప్రారంభించారు.

2 లో..



8 లో..



## రైతులకు మద్దతు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ నల్లగొండమండలంలోని జి. చెన్నారం గ్రామంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలసి ప్రారంభించారు.



## నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08(ప్రజాజ్యోతి)

:ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం సమీపంలో నూతనంగా ఏర్పాటు...మిగతా 2లో

### చట్టవిరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు
## చేస్తే కఠిన చర్యలు

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్


6

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08(ప్రజాజ్యోతి):

సూర్యాపేట జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ రెగ్యులేషన్ యాక్ట్ నిబంధనల రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రులు తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ రెగ్యులేషన్ యాక్ట్ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేయాలని, అర్హతలు ఉన్న వారికి సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**చింతలపాలెం, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):**

చింతలపాలెం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ నిధులతో దాదాపు 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వచ్చే ఐదు సంవత్సరాల్లో చింతలపాలెం గ్రామాన్ని అభివృద్ధి విషయంలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పన కొరకు కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జంగాల పుల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మోర్తాల వెంకటరెడ్డి, నాయకులు కందుల సుందర మౌలేశ్వర రెడ్డి, షేక్ మైబల్లి, యర్రం శంబిరెడ్డి, గుజ్జుల నరసింహారెడ్డి, అమరబోయిన శ్రీనివాసరావు, కాకునూరి గోవిందరెడ్డి, యరబోలు గోవింద రెడ్డి, షేక్ పంతులు జానీ, షేక్ మక్బూల్ పాషా, యరబోలు రామిరెడ్డి, షేక్ రియాజ్ పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్య సేవలు అందించాలి



(మొదటి పేజీ తరువాయి)

చేసిన సంగీత హాస్పిటల్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. సూర్యాపేట అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు.సంగీత హాస్పిటల్ లో అత్యాధునిక వైద్య సదుపాయాలతో ప్రజలకు సేవలను అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ అంజద్ అలి, మున్సిపల్ కౌన్సిలర్లు గుణగంటి హేమసతీష్, కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, షేక్ జహీర్, పిల్లల భవాని రమేష్, పిసిసి ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చింతమల్ల రమేష్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, శ్రీదండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలిమినేటి అభినయ్, సేవాదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం,నాయకులు మద్దెబోయిన శ్రీనివాస్, వాజిద్, రాచకొండ శ్రీనివాస్,దొంతిరెడ్డి సైదిరెడ్డి,డాక్టర్ సంగీత, కుంభజడ బాలగంగాధర్, చిన్నపాక యాదగిరి, మానస,అర్వపల్లి గ్రామ సర్పంచ్ విద్యాసాగర్,భైరబోయిన మహారాజ్,కార్తీక్,వంశీ,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# 50 కిలోల బియ్యం పంపిణీ

**ఆలేరు ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తూర్పు గూడెం గ్రామంలో బిజెపి కార్యకర్త పన్నీరు నర్సింలు అకస్మాత్తుగా మరణించగా బుధవారం వారి కుటుంబ సభ్యులను బిజెపి మండల అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్ పట్టణ అధ్యక్షుడు గంగేష్ ఆదేశానుసారం మండల జనరల్ శాశ్వతము అమరేందర్ మండల కార్యదర్శి బైరి మహేందర్ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు శంకర్, సంఘ అధ్యక్షులు బండి రాములు, మండల ఉపాధ్యక్షులు సుధ గానీ సురేష్, నాయకులు మహేష్ ,చంద్రగిరి, మనోహర్, శివ శేఖర్, కరుణాకర్ ,వెంకటేష్ ,అశోక్ పాల్గొన్నారు.



# పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## రూ. కోటి 91 లక్ష తో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు.

## ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రూ. 50 లక్షల వ్యయంతో మౌలిక సదుపాయాలు, డాక్టర్లను ఏర్పాటు..

## పట్టణ ప్రజలకు ఆరోగ్య కేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది..

## మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

## హెచ్పీవీ వ్యాక్సిన్ ను అందరు సద్వినియోగం చేసుకోవాలి..

## పేదలకు మెరుగైన వైద్యం అందించాలి..

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల సందర్బంగా బుధవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్కలో కోటి 91 లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో రోగుల సంఖ్య విపరీతంగా పెరిగి పోవడాన్ని దృష్టిలో ఉంచుకొని మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వ నిధులతో పాటు, ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 50 లక్షల రూపాయల వ్యయంతో అవసరమైన మౌలిక సదుపాయాలు, డాక్టర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాన్యం చెల్క యు పిహెచ్ సి కి నూతన భవనాన్ని నిర్మించడమే కాకుండా, అవసరమైన మెడికల్ సామాగ్రిని ఏర్పాటు చేయడం జరిగిందని . ఇంకా అవసరమైతే ఎక్కువ ఎక్విప్మెంట్ సమకూరుస్తామన్నారు. చుట్టుపక్కల ప్రజలు ,పెద్దవారు గర్భిణీ స్త్రీలకు, మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అనువుగా ఉంటుందని ఇక్కడే అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేస్తామని, పరీక్షలతో పాటు, అవసరమైతే ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి రిఫర్ చేసే విధంగా వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. కార్పొరేటర్లు వివిధ రకాల జబ్బులతో బాధపడే ప్రజలను గుర్తించి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని చెప్పారు. నల్గొండ కార్పొరేషన్ అయినందున సిసి రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, మంచి వైద్య సదుపాయాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతీక్ ఫౌండేషన్ , ఎల్వీ ప్రసాద్ సంయుక్త ఆధ్వర్యంలో మూడెకరాల స్థలంలో కంటి ఆసుపత్రిని నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.అనుకోకుండా పట్టణ పి హెచ్ సి లో మందులు అందుబాటులో లేకుంటే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఒక ప్రయివేట్ మెడికల్ షాపును గుర్తించి అవసరమైన అత్యవసర మందులు అందజేసే విధంగా అనుసంధానం చేయడం జరిగిందని, డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ ఆధారంగా మందులు ఇవ్వడం జరుగుతుందని, ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. అవసరమైతే మాన్యం చెల్కపట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అక్షయ ఫౌండేషన్ సహకారంతో ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఆహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్లు, ఆశ వర్కర్లు బాగా పనిచేయాలని, పేద ప్రజలకు మంచి వైద్యం అందించాలని మంత్రి ఆదేశించారు. మాన్యం చెల్క చౌరస్తా సుందరీకరణతో పాటు, విస్తరించి తీర్చిదిద్దడం జరుగుతున్నదని తెలిపారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మాన్యం చెల్కతో పాటు, చుట్టుపక్కల వార్డుల ప్రజలకు పట్టణ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం



ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సొంతంగా 50 లక్షల రూపాయలను పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇవ్వడం పట్ల ఆమె మంత్రిని అభినందించారు. అన్ని సౌకర్యాలతో ఏర్పాటుచేసిన మాన్యం చెల్కపట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొన్ని రకాల పరీక్షలను సైతం ఇక్కడే చేసుకోవచ్చుని, డాక్టర్లు పేద ప్రజల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వైద్యం అందించాలని కోరారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ..విద్యతోపాటు,పేద ప్రజలకు వైద్యం అందించేందుకు మంత్రి చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఆస్పత్రికి అవసరమైతే అదనపు సౌకర్యాలు, మెడికల్ ఎక్విప్మెంట్ కు సహకారం అందించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. చుట్టుపక్కల ప్రజలు మెరుగైన వైద్యాన్ని ఈ ఆస్పత్రి ద్వారా పొందవచ్చుని, ఆసుపత్రి డాక్టర్లు,సిబ్బంది ఆవిధంగా పని చేయాలన్నారు.ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య ఉత్సవాల్లో మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని, ఇక్కడ వివిధ రకాల టెస్టులను చేయడం జరుగుతుందని, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న హెచ్పీవీ వ్యాక్సిన్ ను అందరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడారు. డిప్యూటీ మేయర్ అమీర్ అలీ ,ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ నరసింహారావు నేత, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా టీబి నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, యు పి హెచ్ సి డాక్టర్లు ఫిర్దోస్ ఫాతిమా, నసెహ తబస్సుమ్, సూపర్వైజర్ ఉపేంద్ర, శ్రీ నళిని మరియు సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.



# కోదాడలో విధులు బహిష్కరించి ఆందోళన చేసిన న్యాయవాదులు

## దుండగులను కఠినంగా శిక్షించాలి

**కోదాడ టౌన్, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి):**

ఏపీలో యువ న్యాయవాది పూజారి ఎల్లయ్య హత్యను నిరసిస్తూ బుధవారం కోదాడలో న్యాయవాదులు విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టారు. హత్యకు కారకులైన వారిని ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని న్యాయవాది కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.న్యాయం కోసం పోరాడే న్యాయవాదులకే రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు. ఏపీ ప్రభుత్వం ఈ ఘటనను సీరియస్‌గా తీసుకొని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, కోశాధికారి కోడూరు వెంకటేశ్వరరావు, లైబ్రరీ సెక్రటరీ గాలి శ్రీనివాస్ నాయుడు,



సీనియర్ న్యాయవాదులు నాగార్జున, సుధాకర్ రెడ్డి, రంగారావు, కాకర్ల వెంకటేశ్వర్లు, హేమలత, రంజాన్ పాషా, నాగుల్ పాషా,హనుమంతరావు, పెద్దబ్బాయి, అబ్దుల్ రహీం,ఉయ్యాల నరసయ్య, రియాజ్, తాటి మురళి, రమేష్ బాబు, శరత్ కుమార్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# నిజ నిజాలు తెలియకుండా దూషించినందుకు కేసు నమోదు చేయాలి

### ఆలేరు సబ్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ కి వినతి అందజేత



**ఆలేరు ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి**

కాంగ్రెస్ నాయకులపై సోషల్ మీడియాలో వాట్సాప్ గ్రూప్ లలో అనుచిత వ్యాఖ్యలు ఇష్టానుసారంగా నిజ నిజాలు తెలియకుండా దూషించినందుకు పదో వార్డుకు చెందిన జమల్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నామని ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎజాస్ ఆలేరు ఎస్సై వినయ్ కుమార్ కి బుధవారం ఫిర్యాదు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేసేముందు ఆలోచించి మాట్లాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, కౌన్సిలర్లు మల్లెల సరిత శ్రీకాంత్, జూకంటి సంపత్, నీరజ సిద్ధులు, మరియమ్మ మార్క్, ఆరో వార్డు అధ్యక్షుడు వట్టిపల్లి శ్రీనివాస్, రమేష్ ,మహేష్ ,శివ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ రహిత సమాజం టీబీ ముక్త్ భారత్ లక్ష్యం- కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ



**హుజూర్ నగర్ ఏప్రిల్ 08 ( ప్రజా జ్యోతి)**

క్షయ రహిత సమాజం టీబీ ముక్త్ భారత్ లక్ష్యం అని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ అన్నారు. బుధవారం పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయ ఆవరణలోక్షయ రహిత సమాజంటీబీ ముక్త్ భారత్ అభియాన్ చాతి ఎక్సరే శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ పద్మ మాట్లాడుతూ 2030 నాటికి దేశం మొత్తాన్ని క్షయవ్యాధి రహితంగా మార్చడం టీబీ ముక్త్ భారత్ లక్ష్యమని తెలియజేశారు. రెండు వారాలకు మించి దగ్గు, బరువు కోల్పోవడం, తేమడలో రక్తజీరలు, రాత్రి వేళల్లో జ్వరం ఉన్నట్లయితే టీబీగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో 5 వార్డు కౌన్సిలర్లు యరగాని సుష్మ మురళి, ఆరో వార్డు కౌన్సిలర్ శీలం నాగమణి శ్రీనివాస్, టీబీ కోఆర్డినేటర్ ప్రసాద్,మాధవరెడ్డి, నర్సింగ్ ఆఫీసర్ శివ,ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ, బండారు కవిత గండు ప్రశాంతి, ,ట్రీట్మెంట్ సూపర్వైజర్ మమత, మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అడిగిన వెంటనే ఆపద్బాంధవుడు అయ్యాడు

### పెద్ద బావి (చకంపల్లి) గ్రామ సర్పంచ్ వెలుపుల రజిత శ్రీరాములు

**ఆలేరు ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి**

గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ను ఇటీవల కోరడంతో వారు వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామానికి వడ్ల కొనుగోలు కేంద్రం అడిగిన వెంటనే ఆపద్బాంధవుడు లాగా మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పెద్ద బావి (చాకంపల్లి )గ్రామ సర్పంచ్ వెలుపుల రజిత శ్రీరాములు కోరారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని చాకంపల్లి గ్రామంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొత్తగా ఏర్పడినటువంటి గ్రామపంచాయతీ కి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయించినందుకు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారన్నారు. గతంలో మాటూరు గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ఉండేదని రైతులు తమ పండించిన ధాన్యమును ఇతర గ్రామాలకు తీసుకెళ్లి అమ్ముకోవడం చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం అలాగే కొంతమంది ప్రైవేటు వ్యాపారస్తులను అమ్ముకోవడంతో రైతులు మోసపోవడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యేని అడగగా వెంటనే మంజూరు చేశారన్నారు. మాది చిన్న గ్రామపంచాయతీ అయినా పూర్తిగా రైతులే ఉంటారు కాబట్టి గ్రామ అభివృద్ధి కొరకు ముందు ముందు ప్రభుత్వం సహకరించాలని కోరారు.



# లక్ష్యం నెరవేర్చేందుకు అంగన్వాడీలు కృషి చేయాలి..! - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

### అంగన్వాడీ టీచర్లకు సెల్ ఫోన్లు, చిన్నారులకు యూనిఫాంలు పంపిణీ

**మిర్యాలగూడ, ఏప్రిల్ 08,( ప్రజాజ్యోతి ):**

అంగన్వాడీ కేంద్రాలు అక్షరాభ్యాసం నేర్పించే విద్యాలయాలుగా ఉండాలని, అంగన్వాడీలు లక్ష్యాన్ని నెరవేర్చవెందుకు పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కోరారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని 211 అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారులకు యూనిఫామ్ లు అందజేయడంతో పాటు, సెల్ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో అక్షరాభ్యాసాలు చేయించడంతోపాటు లబ్ధిదారులైన గర్భిణీలు బాలింతలు ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల చిన్నారులు, మూడు నుండి ఆరు సంవత్సరాల వయసు ఉన్న పిల్లలు, ఎన్ హెచ్ టి ఎస్, మరియు పోషణ ట్రాకర్ యాప్ లలో పొందుపరచుట కొరకు సెల్ఫోన్లను టీచర్లకు అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అంగన్వాడీలు నెరవేర్చాలని కోరారు. అంగన్వాడీలకు ఏ సమస్య వచ్చిన తాను అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సిడిపిఓ రేఖల మమత, దామరచర్ల సిడిపిఓ ఎన్. చంద్రకళ,సెక్టార్ సూపర్వైజర్లు బి.రాధిక, ఎం.నాగమణి,ఎం డి నజీమా బేగం, వాణి, హేమా దేవి, పద్మ, నిహారిక,టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్



ప్రధాన కార్యదర్శి బొందు పార్వతి, ఇంద్రపల్లి సైదమ్మ, ప్రమీల, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# టీజీఎస్ ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ కోదాడ డిపో కమిటీ సమావేశం

## ఈడిని సత్కరించిన యూనియన్ సభ్యులు

**కోదాడ టౌన్, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి)**

కోదాడ,టీజీఎస్ ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ కోదాడ డిపో కమిటీ సమావేశం స్థానిక సిపిఐ భవన్లో బుధవారం నిర్వహించుకోవడం జరిగినది. అనంతరం కార్మికుల సంక్షేమం కోసం ఈడి కుషర్ షఖాన్ ని కోదాడ డిపో మేనేజర్ కార్యాలయంలో టిజిఎస్ ఆర్టిసి కోదాడ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ వారు కోదాడ డిపోలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేతో సత్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఆర్ఎం జాన్ రెడ్డి, రీజనల్ అధ్యక్ష,కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్ లు,కోదాడ డిపో కమిటీ సభ్యులు కేవి రత్నం, అంజలి, రాంబాబు,



రాంమూర్తి, సంజయ్ గాంధీ, జ్యోతి, భాగ్యారావు, శ్రీను, పెయింటర్ శ్రీను, భిక్య, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి సెంటర్లలో ధాన్యం అమ్మి బోనస్ పొందాలి

## - సర్పంచ్ బంటు రేణుక సిరి

## దామరచర్ల మండల కేంద్రంలో ఐకెపి సెంటర్ ప్రారంభం

**దామరచర్ల, ఏప్రిల్ 08,( ప్రజాజ్యోతి ):**

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి ప్రభుత్వం అందించే బోనస్ పొందాలని దామరచర్ల సర్పంచ్ బంటు రేణుక సిరి కోరారు. బుధవారం దామరచర్ల మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ సబ్ యార్డ్ లో ఐకెపి సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయడమే కాక ప్రతి క్వింటాకు 500 రూపాయల చొప్పున బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ సౌకర్యాన్ని రైతులు వినియోగించుకొని దళారుల బారిన పడకుండా నేరుగా ఐకెపి సెంటర్లకు ధాన్యాన్ని తీసుకువచ్చి గిట్టుబాటు ధర



పొందాలని కోరారు. మార్కెట్ యార్డులో రైతులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాలి ప్రియాంక రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు పడిగపాటి కోటిరెడ్డి, నాగు నాయక్, మాజీ సర్పంచులు బంటు కిరణ్, చల్లా అంజిరెడ్డి, రవితేజ నాయక్, కందుల శ్యాంసుందర్ రెడ్డి, డీజే మధు, మన్నెం నాగయ్య, కెపి నాయుడు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# జిల్లా జడ్జిని కలిసిన నూతనంగా ఎన్నికైన కోదాడ బార్ అసోసియేషన్ కార్యవర్గం

**కోదాడ టౌన్, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి):**

సూర్యాపేట పట్టణంలో జిల్లా కోర్టు నందు ఈరోజు కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ఆదేశానుసారం జిల్లా జడ్జి పి లక్ష్మీ శారదను నూతనంగా ఎన్నికైన కోదాడ బార్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కోదాడలో నూతన కోర్టు భవనం సముదాయ నిర్మాణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసే విధంగా సహకరించాలని కోరారు మరియు కోదాడ కోర్టులలో కావలసిన సిబ్బందిని నియమించాలని కోరారు. మరియు న్యాయవాదుల సమస్యలపై వారికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గట్ల నర్సింహారావు ,ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీ జానీ పాషా, ట్రెజరర్ కోడూరూ వెంకటేశ్వరరావు, గాలి శ్రీనివాస్ నాయుడు, సీనియర్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ షేక్ రంజాన్ భాష , బెడుద దుర్గ,పోలూరి హేమలత, ఓరుగంటి ధనలక్ష్మి,ఎస్ కే నాగుల్ పాషా, పిడతల హనుమంతరావు, చెన్న పెద్దబ్బాయి తదితరులు పాల్గొన్నారు.



# 50 కిలోల బియ్యం అందజేత



**ఆలేరు ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తూర్పు గూడెం గ్రామానికి చెందిన పన్నీరు నర్సింలు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో బుధవారం 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లగ్గాని మురళి, ఉపాధ్యక్షులు బుచ్చి రాములు, సీనియర్ నాయకులు అఖిల్, ఉపేందర్ ,నరసింహులు, మత్తయ్య ,నర్సింలు, బాలరాజు ,నర్సింగరావు, లక్ష్మీనారాయణ, నరేష్, భాస్కర్ ,బిక్షపతి ,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బత్తాయి రైతుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తా..!

## అవగాహన సదస్సులో ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ,ఏప్రిల్ 08,( ప్రజాజ్యోతి ):**

బత్తాయి రైతుల పరస్పర సహాయక సహకార సంఘం, ప్రతిభ బయో టెక్ నల్గొండ జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బత్తాయి రైతుల అవగాహన సదస్సులోమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) రైతులతో మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో బత్తాయి రైతులు సాగు చేయడంలో అమ్ముకోవడంలో ఇబ్బందులు వచ్చిన మాట వాస్తవమేఅని ఎందుకంటే తాను బత్తాయి రైతును కాబట్టి సమస్యలు కూడా తెలుసన్నారు. బత్తాయి సాగులో ఉన్న సమస్యలను శాసనసభ్యుడుగా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయే విషయంలో ఎప్పుడూ ముందంజలో ఉంటానని మాటిస్తున్నానన్నారు. సమస్యల పరిష్కారం కోసం రైతులు సంఘంగా రావడం చాలా సంతోషమన్నారు. ఒక పంట పట్ల రైతులను ఏకం చేసి ఒక సంఘాన్ని నిర్మించడం బత్తాయి రైతులకు గర్వించదగ్గ విషయమన్నారు. బత్తాయి రైతుల అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేసి బత్తాయి తోటల గురించి




రాజశేఖర్ రెడ్డి నేర్పిన ఓఎన్బిఎ విధానాన్ని ఇంప్లిమెంటేషన్ చేస్తే తోటలుబాగుపడతాయని ఆశిద్దామన్నారు. అందుకుగాను బత్తాయి రైతుల అంతా ఏకమై సంఘ అభివృద్ధితోపాటు పంటను కూడా అభివృద్ధి చేసుకోవడం తక్షణ కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా బత్తాయి రైతులు పాల్గొన్నారు.

# మొదలైన విద్యుత్ ఆర్టిజన్ , పీస్ రేట్ కార్మికుల సమ్మె

మిర్యాలగూడ,ఏప్రిల్ 08,( ప్రజాజ్యోతి ):



మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ కార్యాలయ పరిధిలో పనిచేస్తున్న విద్యుత్ ఆర్టిజన్, పీస్ రేట్ కార్మికుల నిరవధిక సమ్మె బుధవారం ప్రారంభమైంది. మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ ఆర్టిజన్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో సిబ్బంది తమ విధులు భహిష్కరించి విద్యుత్తు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ కార్యదర్శి నర్సింగ్ రాము అధ్యక్షుడు నెమలి ఆదిరెడ్డి లు మాట్లాడుతూ కార్మికుల వారి వారి విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని , వారికి ఏపీ ఎస్ ఈ బి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని కోరారు. విద్యుత్ సంస్థలో అన్ని రకాల అర్హతలు కలిగి ఉండి కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న వారిని ఆర్టిజన్ గా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలోమిర్యాలగూడ,హాలియా సబ్ డివిజన్ నాయకులు బైరం అశోక్, వల్లంపట్ల మధు ,గాలీబ్ సాబ్, లలిత,సరిత,ఈ కార్యక్రమంలో 1104 కార్యదర్శి నరేందర్ రెడ్డి, అధ్యక్షుడు షఫీ ఖాన్, 327 కార్యదర్శి రాజేశ్వరరావు, అధ్యక్షుడు వై. ఆంజనేయులు, టి ఆర్ వి కె ఎస్ కార్యదర్శి సైదులు ,ఓసి సంఘం అధ్యక్షుడు చిరంజీవి, మైనారిటీ సంఘం అధ్యక్షుడు ఎండీ రిజ్వాన్ ,ఎస్సి .ఎస్టీ సంఘం సబ్ డివిజన్ నాయకులు దైద వెంకటరత్నం,సిపిఎం, సీఐటీయూ నాయకులు మల్లేష్,రవి నాయక్, వీరేపల్లి వెంకటేశ్వర్లు పరశు రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటి పడావో - బేటి బచావో కార్యక్రమం



నార్కట్ పల్లి, మార్చి 8 ( ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని నక్కలపల్లి గ్రామంలో బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో భేటీ పడావో - భేటీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ అంజమ్మ మాట్లాడుతూ.. పిల్లలందరూ చదువుకోవాలని, ఆరోగ్య నియమాలను పాటించాలని ఆమె అన్నారు . వారి రక్షణ కోసం ఉన్న చట్టాలను ఉపయోగించుకొని చక్కగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సప్పిడి గూడెం ఉపాధ్యాయులు, పెద్దబావిగూడెం, అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు, విద్యార్థిని విద్యార్థులు, ప్రధాన ఉపాధ్యాయులు రవిబాబు పాల్గొన్నారు.

## చోరీ కేసు ఛేదించిన చౌటుప్పల్ పోలీసులు

- నిందితుడి అరెస్టు.. రూ.7 లక్షల నగదు స్వాధీనం

- చోరీ సొమ్ముతో కొన్న కారు, ఐఫోన్ సీజ్

చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి వెల్లడి

చౌటుప్పల్, ఏప్రిల్ 8, ( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్ పట్టణంలోని కటమయ్య కాలనీలో ఫిబ్రవరిలో జరిగిన భారీ నగదు చోరీ కేసు మిస్టరీ వీడింది. ఈ కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి, అతని నుంచి నగదుతో పాటు చోరీ సొమ్ముతో కొనుగోలు చేసిన కారు, ఖరీదైన ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ పి. మధుసూదన్ రెడ్డి వివరాలు వెల్లడించారు.కటమయ్య కాలనీకి చెందిన లింగంపల్లి నర్సింహ ఫిబ్రవరి 21న కుటుంబంతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లిన సమయంలో, నిందితుడు ఇంటి తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించాడు. బీరువాలో ఉన్న రూ.14.20 లక్షల నగదును అపహరించి పరారయ్యాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టారు. దర్మోజీగూడెం స్టేజీ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన మిక్కిలి శామ్ రిచర్డ్ అలియాస్ వంశీ కృష్ణను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు చోరీకి పాల్పడినట్లు అంగీకరించాడు. అతడు గుంటూరు జిల్లా వాసి కాగా, ప్రస్తుతం హైదరాబాద్ మన్సూరాబాద్‌లో నివసిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.నిందితుడి నుంచి రూ.7 లక్షల నగదు, బ్యాంకులోని రూ.2.10 లక్షలను సీజ్ చేశారు. చోరీ సొమ్ముతో హ్యుందాయ్ ఎక్స్టర్ కారు, ఐఫోన్ 16 ప్రో మాక్స్, ఒప్పో మొబైల్, ల్యాప్‌టాప్, కెమెరా కొనుగోలు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన సీఐ మన్మథ కుమార్, సీసీఎస్ సీఐ ప్రవీణ్ బాబు, ఎస్సైలు యాదగిరి, సైదులు, సైదులు బి తదితర సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.



## మిషన్ భగీరథ కార్మికుల గర్జన

కార్పొరేషన్‌లో చేర్చాలని డిమాండ్

రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల తరలిరావాలని పిలుపు



కొండమల్లేపల్లి, ఏప్రిల్ 08,(ప్రజాజ్యోతి):

మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సమ్మె నోటీసు ఇవ్వనున్నట్లు కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. మిషన్ భగీరథ ప్రారంభానికి ముందు సిపిడబ్ల్యూఎస్ లో 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను కార్పొరేషన్ పరిధిలోకి తీసుకోకుండా అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు.కాంట్రాక్టర్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ, ప్రభుత్వానికి సరైన సమాచారం ఇవ్వకుండా కార్మికులను పక్కనపెడుతున్నారని నాయకులు పేర్కొన్నారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా రాష్ట్ర నలుమూలల నుంచి మిషన్ భగీరథ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.జాతీయ అధ్యక్షులు ఈ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎరగని నాగన్న గౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ధి చంద్రశేఖర్ పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించబడనుంది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు తలారి రాములు, సబ్ డివిజన్ అధ్యక్షులు పర్సా రవి, జిల్లా కోశాధికారి సిత్తారు రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## సురక్షిత మాతృత్వ పద్ధతులపై నాటక ప్రదర్శన




సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08(ప్రజాజ్యోతి):ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక హెల్త్ వీక్ కార్యక్రమాలలో భాగంగా 3వ రోజు బుధవారం సురక్షిత మాతృత్వ పద్ధతులపై గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సురక్షిత మాతృత్వ పద్ధతులపై సందేశాత్మక నాటకాన్ని ప్రదర్శించిన ఆరోగ్య సిబ్బందిని అభినందించారు.గర్భిణీ స్త్రీల పరీక్షల ప్రాముఖ్యత, సాధారణ ప్రసవాలు, ఆసుపత్రిలో ప్రసవాల ప్రాముఖ్యతను వివరించారు.పీసీపీఎన్‌డీటీ చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, గర్భంలో శిశువు లింగ నిర్ధారణ నిషేధం, దానికి సంబంధించిన శిక్షలను వివరించారు.శిశువుల సంరక్షణపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నర్సింగ్ విద్యార్థులకు కలెక్టర్ ప్రశంస పత్రాలను అందజేశారు.అంతకుముందు సురక్షిత మాతృత్వ పద్ధతులపై ఆరోగ్య సిబ్బంది నాటక ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం తల్లి శిశువుల మరణాలను తగ్గించడం కోసం ముందస్తు గుర్తింపు, సమయానుకూల రిఫరల్ సేవలను మెరుగుపరచడం,ఆరోగ్యవంతమైన తల్లి, ఆరోగ్యవంతమైన శిశువు, సంతోషకరమైన కుటుంబం కోసం సురక్షిత మాతృత్వాన్ని ప్రోత్సహించడం.సుమారు 80 మంది వైద్య సిబ్బంది ఇందులో పాల్గొన్నారు.వారిలో గర్భిణీ మహిళలు, ప్రసవానంతర మహిళలు,వారి సహచరులు, వైద్యులు, ఆశా వర్కర్లు, నర్సింగ్ అధికారులు, గవర్నమెంట్ నర్సింగ్ కళాశాల, సూర్యాపేట విద్యార్థులు పాల్గొన్నారు.నర్సింగ్ విద్యార్థులు సమాచారాత్మక పోస్టర్లను ప్రదర్శించి, గర్భిణీ స్త్రీల కోసం యాంటెనాటల్ కేర్ పై నాటికను ప్రదర్శించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ,మెడికల్ సూపరింటెండెంట్ జీజీహెచ్ శ్రావణ్ కుమార్,డీసీహెచ్ఎస్ గవర్నమెంట్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, పీవో ఎంహెచ్ఎన్, సీడీపీఓలు పాల్గొన్నారు.



# చట్టవిరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ రెగ్యులేషన్ యాక్ట్ నిబంధనల రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రులు తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ రెగ్యులేషన్ యాక్ట్ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేయాలని, అర్హతలు ఉన్న వారికి సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు.గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు నిర్వహించినచో వాటిని మూసి వేయాలని అన్నారు.ఈ నిబంధనలను ఉల్లంఘించే ఆసుపత్రులపై, వాటి ప్రాంగణాలను సీజ్ చేయడంతో సహా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.నవీకరించబడిన రికార్డులు, వైద్య బృందాలచే క్రమమైన తనిఖీలు, అమలు కోసం పోలీసుల సమన్వయంతో నిర్వహించాలన్నారు. తనిఖీ చేసిన 10 రోజుల్లోగా నిబంధనలను పాటించని ఆసుపత్రులను సీజ్ చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు.పిసిపిఎన్ డిటి చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని, అన్ని రికార్డులను నవీకరించాలని పేర్కొన్నారు.అన్ని ఆబార్షన్ ఆడిట్ చేయాలని, అబార్షన్ జరుగు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అన్నారు.జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెండెం వెంకట రమణ మాట్లాడుతూ జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ నుండి 23 ప్రొవిజినల్, 28 పర్మినెంట్ అనుమతులు ఇచ్చామని, 31 ఎస్టాబ్లిష్మెంట్స్ తిరస్కరించమని, అర్హతలేని వైద్యుల స్కానింగ్ సెంటర్ మూసివేశామని తెలిపారు.ఈ కారక్రమంలో అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, జిజిహెచ్ సూపరింటెండెంట్ శ్రావణ్ కుమార్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ వెంకటేశ్వర్లు, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ ఆనంద్, డిడబ్ల్యూఓ నర్సింహారావు, డీఈఓ అశోక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ మాధవ్ కుమార్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కోటిరత్నం, డాక్టర్ ప్రసిద్ద్, డాక్టర్ నాజియా, డాక్టర్ శ్రీశైలం, డిప్యూటీ డిఈఎం సంజీవ్ రెడ్డి, ఉపేందర్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి



**హాలియా,ఏప్రిల్8(ప్రజా జ్యోతి)**

మండల పరిధిలోని యాచారం గ్రామంలో పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేసి పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ ఐ సాయి ప్రశాంత్ తెలిపారు.ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం యాచారం గ్రామంలో కొంతమంది వ్యక్తులు రహస్యంగా పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి అక్కడి వెళ్లగా ఇరిగి శీను, సింగారపు దాసు,వేముల కోటయ్య,గుంజ ముత్యాలు,ఇరిగి రామకృష్ణ,లు పేకాట ఆడుతూ పట్టుబడ్డారని వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.2500,ఫోన్ పే రూ.13000 నగదుతో పాటు ఆరు మొబైల్ ఫోన్లు 3 మోటార్ సైకిల్లు 52 పేకార్డులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.మరొక నిందితుడు చిట్టి మళ్ల నాగయ్య పరారీలో ఉన్నట్లు పట్టుకునేందుకు చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు.

# పోలీసులను అభినందించిన ఎస్సై కోటేష్



**పాలకవీడు, ఏప్రిల్ 8(ప్రజా జ్యోతి ):**

పాలకవీడు పోలీస్ వారు బ్లూ కోల్ట్ విధులు నిర్వహిస్తున్న బి. లక్ష్మీనారాయణ (పి సి 3545) పి. మంగ్య (హెచ్ సి 350) జన్పహాడ్ దర్గా ఏరియాలో పెట్రోలింగ్ చేస్తుండగా ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ దగ్గర మొబైల్ ఫోన్ దొరికినది అట్టి మొబైల్ వివరాలు తెలుసుకోగా శూన్యంపహాడ్ గ్రామానికి చెందిన సపవత్.జ్యోతి భర్త రవి అను వ్యక్తీది అని తెలువగా పాలకవీడు ఎస్సై ఆర్. కోటేష్ మొబైల్ యజమాని అయిన సపవత్. జ్యోతి కి హ్యాండోవర్ చేయడం జరిగింది. విధులు నిర్వహించిన బ్లూ కోల్ట్ ఆఫీసర్స్ నీ ఎస్సై అభినందించడం జరిగింది.

# బాలికల ఆరోగ్య రక్షణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్

## సూర్యాపేట జిల్లా కలెక్టర్

## తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో బుధవారం వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్‌పీవీ టీకా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడంలో హెచ్‌పీవీ టీకా ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.14 నుండి 15 సంవత్సరాలలోపు ఉన్న బాలికలు తప్పనిసరిగా ఈ టీకాను తీసుకోవాలని సూచించారు.గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నియంత్రణలో ఈ వ్యాక్సిన్ ప్రభావవంతంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.బాలికల ఆరోగ్యం కోసం తల్లిదండ్రులు అవగాహన పెంచుకొని హెచ్‌పీవీ టీకా వేయించేందుకు ముందుకు రావాలని కోరారు.జిల్లాలో 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల మొత్తం 11664 మంది బాలికలను గుర్తించినట్లు తెలిపారు.వీరందరికీ హెచ్‌పీవీ టీకా అందించే కార్యక్రమాన్ని ఆరోగ్య శాఖ చేపట్టిందని పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిలో టీకా వేస్తారని సంక్షేమ శాఖల అధికారులు,విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించి వాక్సిన్ వేయించాలని సూచించారు.ఈ కారక్రమంలో అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి,జిజిహెచ్ సూపరింటెండెంట్ శ్రవణ్ కుమార్,డాక్టర్ ప్రవీణ్ కుమార్,డాక్టర్ వెంకటేశ్వర్లు,ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ ఆనంద్,డిడబ్ల్యూఓ నర్సింహారావు,డీఈఓ అశోక్,డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చంద్ర శేఖర్,డాక్టర్ మాధవ్ కుమార్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కోటి రత్నం, డాక్టర్ ప్రసిద్ద్, డాక్టర్ నాజియా, డాక్టర్ శ్రీశైలం, డిప్యూటీ డిఈఎం సంజీవ్ రెడ్డి, ఉపేందర్,కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం: నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం

**నిడమనూరు, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి)**



:రైతుల శ్రేయస్సే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో బుధవారం మారుపాక,నందికోండవారీగూడెం గ్రామాలల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. దళారులకు విక్రయించి నష్టపోకుండా కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధర ఏ గ్రేడ్ రూ.2389,బి గ్రేడ్ రెండో రకం రూ.2369 పొందాలని సూచించారు.ఐకేపీ కొనుగోలు కేంద్రాలకు సన్నరకం వరి పండించిన రైతులకు రూ.500/- బొనస్ ఇస్తున్నామన్నారు .రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈకార్యక్రమంలో మారుపాక నందికోండవారీగూడెం సర్పంచ్ లు చిత్రం సంతోష్ సర్పంచ్,తేరపాటీ శంకర్,ఉప సర్పంచ్ లు బొమ్మిరెడ్డి రాంరెడ్డి, సింగం బిక్షం,చిత్రం శంకర్,నందికొండ మట్టారెడ్డి, కాంగ్రెస్ పార్టీ డెలికేట్ మెంబర్ ముంగి శివమారయ్య,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ చిరంజీవి, తురుగు శేఖర్,కొమటి అంజి,కొమటి వెంకట్, సోమయ్య, జానయ్య,వెంకన్న ,డిపిఎంశ్రీనివాస్ ,ఏపిఎం నరహరి,ఏఈవో మహేష్,బిసి మల్లేశ్వరి,సిఆర్ పి రేణుకా, ఐకెపి సంఘ సహబందం లీడర్లు,పంచాయితీ సెక్రటరీ రవి,సిబ్బంది రైతులు తదితరులు ,పాల్గొన్నారు.

# ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది....

### మండలంలో ఒకే రోజు 11 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**హాలియా,ఏప్రిల్8(ప్రజా జ్యోతి)**

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి మద్దతు ధర ఇప్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి అన్నారు.మండలంలోని మదారి గూడెం,పేరూరు,కొరివేని గూడెం, కొత్తపల్లి,ముక్క మాల,అన్నారం, చింతగూడెం,పాలెం,చల్మా రెడ్డిగూడెం తదితర గ్రామాల్లో బుధవారం ఇందిరా క్రాంతి పథం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు గత రెండున్నర ఏళ్లుగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని రైతు భరోసాతో రైతులకు మరింత మేలు జరుగుతుందని పేర్కొన్నారు.గత రెండేళ్లుగా సన్నాలు పండించిన రైతులకు ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 ల బోనస్ ను అందజేస్తుందని తెలిపారు.వీటితోపాటు వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రైతులకు మరింత లబ్ధి చేకూరనుందని తెలిపారు. కార్యక్రమంలో ఏపిఎం లక్ష్మీనారాయణ,మదారి గూడెం సర్పంచ్ రిక్కల వసంత,సుధాకర్ రెడ్డి,దేవస్థాన కమిటీ చైర్మన్ రిక్కల కొండారెడ్డి,పోశం శ్రీనివాస్ గౌడ్, రావుల వెంకటేశ్వర్ గౌడ్,మార్కెట్ డైరెక్టర్ ఎండి గౌస్, రాయనబోయిన రామలింగయ్య, ఆయా గ్రామాలకు చెందిన సంఘ బంధాల సభ్యులు,వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# కో ఆప్షన్ పదవులకు గ్రీన్ సిగ్నల్...

**హాలియా,ఏప్రిల్8(ప్రజా జ్యోతి)**

హాలియా మున్సిపాలిటీలో కో ఆప్షన్ సభ్యుల నియామకానికి నోటిఫికేషన్ విడుదల అయింది. ఏప్రిల్ 9 నుండి ఏప్రిల్ 15 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. కో ఆప్షన్ కి గ్రీన్ సిగ్నల్ రావడంతో ప్రతిపక్ష బీఆర్ఎస్ నుంచి పోటీ కనిపించక పోవడంతో కాంగ్రెస్ నాయకులు పైరవీలు ప్రారంభించినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. హాలియా మున్సిపాలిటీకి గరిష్టంగా నలుగురు సభ్యులను నియమించనున్నారు.వీరిలో పరిపాలన అనుభవం ఉన్న వారికి రెండు పోస్టులు కేటాయించగా,ఆ పోస్టుల్లో మహిళలకు రిజర్వేషన్ అమలు చేయనున్నారు. అదనంగా అల్పసంఖ్యాక వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు ఒక పోస్ట్ కు మహిళలకు కేటాయించే అవకాశం ఉంది.హాలియా మున్సిపాలిటీని అధికార కాంగ్రెస్ పార్టీ చైర్మన్ వైస్ చైర్మన్ పదవులను దక్కించుకున్నాయి. ఇప్పుడు కో ఆప్షన్ సభ్యుల నియామకం రావడంతో మొత్తం కో ఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీకే దక్కే అవకాశం ఉంది. దరఖాస్తుదారులు మున్సిపల్ ఓటర్ జాబితాలో ఓటు కలిగి ఉండడం తప్పనిసరి అలాగే కనీసం 21 సంవత్సరాల వయసు పూర్తయి ఉండాలి.ముస్లిం క్రైస్తవ మైనారిటీ సిక్కు,బుద్ధిస్, పార్శియన్ వర్గాలకు చెందినవారు సామాజిక సేవలో చురుకుగా పాల్గొంటున్న మహిళలు ప్రభుత్వ విభాగాల్లో గెజిటెడ్ అధికారులుగా



పనిచేసి రిటైర్ అయిన వారు, అలాగే ఐదేళ్లకు పైగా పరిపాలన అనుభవం కలిగిన మాజీ ప్రజా ప్రతినిధులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులుగా పేర్కొన్నారు.పరిమిత సంఖ్యలో ఉన్న పదవుల కోసం పోటీ తీవ్రంగా ఉండడంతో కాంగ్రెస్ లో ఆశావాహుల సంఖ్య ఎక్కువైంది.

# పిఎసిఎస్ ఆధ్వర్యంలో సన్నబియ్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన గుండు నరేందర్గౌడ్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 08,( ప్రజాజ్యోతి ):**

పిఎసిఎస్ తడకమల్ల సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం అవంతిపురం మార్కెట్ యార్డు నందు సన్నరకం ధాన్యము కొనుగోలు కేంద్రమును బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు,మాజీ సర్పంచ్ గుండు నరేందర్ గౌడ్ ప్రారంభోత్సవం చేశారు. రైతు సంక్షేమద్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఆయకట్టు రైతులు ఎలాంటి ఇబ్బంది పడకుండా స్థానిక ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ నిరంతరం పర్యవేక్షిస్తూ రైతుల సమస్యలు తెలుసుకోవడంతో పాటు మిల్లర్లతోటి సమీక్షలు జరిపి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నారన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమము నందుఆర్ ఐ క్రిష్ణయ్య , అవంతిపురం మార్కెట్ కార్యదర్శి వెంకన్న , మధు,అగ్రికల్చర్ ఏఈవో గోపి,కాంగ్రెస్ పార్టీ తడకమల్ల గ్రామ అద్యక్షుడు చెనగాని సైదులు , కార్యదర్శి ఎసి నర్సయ్య, పి పి సి ఇంచార్జిలు ఏస్కె రూహిద్, సిబ్బంది సి




హెచ్.మల్సూర్, సతీష్, హమాలీలు దడవాయులు మార్కెట్ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి -నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం




**నిడమానూరు, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):**

నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం అన్నారు.బుధవారం నిడమనూరు పిఏసిఎస్ సొసైటీ ఆధ్వర్యంలో నిడమానూరుమార్కెట్ ,వేంపాడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం, తహశీల్దార్ జంగాల కృష్ణయ్య లు కలిసి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలన్ని దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యపు ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని తెలియజేశారు.అదేవిధంగా దాన్యం కోనుగోలు కేంద్రంలో ఇన్చార్జిలు టార్పాలిన్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో వర్షానికి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలను చైర్మన్ అంకతిసత్యం ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎటువంటి ఇబ్బంది కలుగకూడదని రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రబీ సీజన్ లో పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.రైతులు ఏలాంటి ఆందోళన చెందవద్దని రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోకూడదని రైతులు తాలు,పొల్లు లేకుండా దాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే ప్రభుత్వ మద్దతు ధర ..ఏ1ధర 2389,బి రకం ధర 2369లు పొందాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యుత్ కార్యదర్శి యడవెల్లి వల్లభ్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి రామేశ్వరి మట్టారెడ్డి, మాజీ సర్పంచ్లు విజయ్, కాంగ్రెస్ పార్టీ డెలికేట్ మెంబర్ ముంగి శివమారయ్య,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ శ్రీనివాస్ రెడ్డి, ఉన్నం చిన్నవీరయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాల్వా చంద్రశేఖర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేరెడ్డి ధర్మా రెడ్డి, జైపాల్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుగు శ్రీను ,చేకూరి వంశీ, మేరెడ్డి సులోచన, గడ్డం గోవిందరెడ్డి,కంపసాగర్ రంగారెడ్డి, సిద్ధనూర్ వెంకటేశ్వర్లు , సోమవారిగూడెం గ్రామాపార్టీ అధ్యక్షులు చెరక శ్రీను,జూలకంటి విజయకుమార్ రెడ్డి,ఐతగోని మధు, అలుగుబెల్లి సందీప్ రెడ్డి ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొంగరాల జానయ్య ,ముడి పవన్ ,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచ్ శేషరాజుసంధ్యా శ్రీను,ఏడీఏ సుచరిత,ఏవో ముని కృష్ణ, ఏపిఎం నరహరి,ఏఈవోలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మేరెడ్డి వెంకట్ రమణ, మార్కెట్ సెక్రెటరీ తోట చందర్ రావు,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సీఈవో జానయ్య గౌడ్, గ్రామస్థులు, రైతులు,తదితరులు,పాల్గొన్నారు.



# రైతులకు మద్దతు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

## రైతులకు సులభంగా, పారదర్శకంగా సేవలు అందించాలి..

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

## మధ్యవర్తుల సమస్యలు లేకుండా చూడాలి

**నల్గొండ ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):**

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ నల్లగొండమండలంలోని జి. చెన్నారం గ్రామంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి  కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యానికి సరైన మద్దతు ధర అందించడంతో పాటు, మధ్యవర్తుల సమస్యలు లేకుండా నేరుగా కొనుగోలు చేసే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది అని తెలిపారు. ఈ కొనుగోలు కేంద్రం ద్వారా రైతులకు సులభంగా, పారదర్శకంగా





సేవలు అందించాలని అన్నారు.రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తూ, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి అవసరమైన అన్ని చర్యలను ప్రభుత్వం తీసుకుంటోంది అని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య టీఎన్జీవో అధ్యక్షులు నాగిళ్ల మురళి, కొనుగోలు కేంద్రం సిబ్బంది మరియు రైతులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలో అధికారులు బాధ్యతతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్. బి చంద్రశేఖర్

**నల్గొండ ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

: వివిధ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయడంలో అధికారులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్. బి చంద్రశేఖర్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫెరెన్స్ హాల్ నుండి ఆర్డీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు ఎన్యుమరేషన్ ప్రక్రియను తప్పులు లేకుండా నిర్వహించాలని సూచించారు. ముందుగా సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లను నియమించి, ల్యాండ్‌మార్క్‌లు గుర్తించి మ్యాప్ ఆధారంగా నిర్వహించాలని తెలిపారు. మున్సిపల్ ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని, వార్డుల వారీగా సెన్సస్ ఖచ్చితంగా నిర్వహించాలని, స్లమ్ ప్రాంతాలను వేరు చేసి మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే  సిపిఓను సంప్రదించాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ కేంద్రాలకు సంబంధించి, ఇప్పటివరకు 166 కేంద్రాలు ప్రారంభించామని, తక్కిన కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సూచించారు. గన్ని బ్యాగులు, తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా వెంటనే మిల్లులకు పంపించాలని, వర్షం పడినా ధాన్యం తడవకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

ప్రస్తుతం ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరుతున్న నేపథ్యంలో రైతుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పర్యవేక్షణ పెంచాలని చెప్పారు.  ఇప్పటివరకు 1,40,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. సాదా బైనామా పై వచ్చిన దరఖాస్తులను తొందరగా పరిష్కరించాలన్నారు. జిల్లాలోఇప్పటి వరకు 28, 300 దరఖాస్తులు రావడం జరిగింది.



రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా సాదా బై నామాల పై ఏకాగ్రత పెట్టి జీవో నెంబర్ 76, 77 ఆధారం చేసుకుని తప్పులు లేకుండా చేయాలన్నారు. సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని, బిఎల్ఓ లతో తప్పులు లేకుండా పని చేయించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో రెవిన్యూ అదనపు కలెక్టర జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి ,సిపిఓ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



# తెలంగాణ ఉద్యమకారుల మండల పోరం ఎన్నిక.....

**అనంతగిరి ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నూతన ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షుడిగా ధారావత్ సైదులు, ఉపాధ్యక్షులుగా బచ్చు రాజ్యం, ప్రధాన కార్యదర్శిగా చిప్పల సుధాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు గుండపంగు రమేష్ మాట్లాడుతూ నూతన పోరం తెలంగాణ



ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు,ఉద్యమకాల సమయంలో జైలు జీవితం అనుభవించిన వారికి మద్దతుగా నిలవాలన్నారు.అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారులందరినీ ఐక్యం చేసే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం నూతన అధ్యక్షుడు ధారావత్ సైదులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ప్రతి ఉద్యమకారుడికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తనపై బాధ్యతను అప్పగించిన రాష్ట్ర జిల్లా నాయకులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల పోరాం నాయకులు ఏనుగుల యల్లేశ్వరరావు,కోదాడ మండలం అధ్యక్షులు కోళ్లూరి వెంకటేశ్వర్లు, తోటపల్లి నాగరాజు,కుడుముల రాంబాబు, గుండప్పంగు రవి కుడుముల శివ,రజిని పాల్గొన్నారు.

# కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా అమ్ ఆద్మీ పార్టీ పనిచేస్తుంది.. జిల్లా అధ్యక్షుడు యార శ్రీను

నల్గొండ ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి): అవినీతిని అంతం చేసి కార్పొరేట్ స్థాయిలో ప్రజలకు వైద్యం అందే విధంగా పోరాటం చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ  జిల్లా అధ్యక్షుడు యార శ్రీను పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలో  ఆమ్ ఆద్మీ  పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో  సభ్యత్వ నమోదుకార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యారా శ్రీను మాట్లాడుతూ.. అమ్ ఆద్మీ పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు సైనికులు లాగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అవినీతిని అంతం చేయడమే లక్ష్యంగా  ఆమ్ ఆద్మీ పార్టీ పోరాటం చేస్తుందని అందుకు నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో ముందుకు సాగాలు ఉన్నారు. జిల్లాలో ఆమ్ ఆఫ్ ది పార్టీ సభ్యత్వాలను పెద్ద ఎత్తున చేర్పించి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.  ఈ కార్యక్రమం లో అమ్  ఆద్మీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు యూసుఫ్,జిల్లా ప్రధాన కార్యదర్శి  అద్దంకి రవి, శ్రవణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్లు, ఆశ వర్కర్లు బాగా పనిచేయాలి, పేద ప్రజలకు మంచి వైద్యం అందించాలి**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్కలో కోటి 91 లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభం**

నల్గొండ ఏప్రిల్ 08(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా బుధవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్కలో కోటి 91 లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో రోగుల సంఖ్య విపరీతంగా పెరిగి పోవడాన్ని దృష్టిలో ఉంచుకొని మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వ నిధులతో పాటు, ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 50 లక్షల రూపాయల వ్యయంతో అవసరమైన మౌలిక సదుపాయాలు, డాక్టర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాన్యం చెల్క యు పిహెచ్ సి కి నూతన భవనాన్ని నిర్మించడమే కాకుండా, అవసరమైన మెడికల్ సామాగ్రిని ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంకా అవసరమైతే ఎక్కువ ఎక్విప్మెంట్ సమకూరుస్తామన్నారు. చుట్టుపక్కల ప్రజలు, పెద్దవారు గర్భిణీ స్త్రీలకు, మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అనువుగా ఉంటుందని ఇక్కడే అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేస్తామని, పరీక్షలతో పాటు, అవసరమైతే ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి రిఫర్ చేసే విధంగా వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. కార్పొరేటర్లు వివిధ రకాల జబ్బులతో బాధపడే ప్రజలను గుర్తించి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని చెప్పారు. నల్గొండ కార్పొరేషన్



అయినందున సిసి రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, మంచి వైద్య సదుపాయాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతీక్ ఫౌండేషన్, ఎల్వీ ప్రసాద్ సంయుక్త ఆధ్వర్యంలో మూడెకరాల స్థలంలో కంటి ఆసుపత్రిని నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనుకోకుండా పట్టణ పి హెచ్ సి లో మందులు అందుబాటులో లేకుంటే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఒక ప్రయివేట్ మెడికల్ షాపును గుర్తించి అవసరమైన అత్యవసర మందులు అందజేసే విధంగా అనుసంధానం చేయడం జరిగిందని, డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ ఆధారంగా మందులు ఇవ్వడం జరుగుతుందని, ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. అవసరమైతే మాన్యం చెల్కపట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అక్షయ ఫౌండేషన్ సహకారంతో ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఆహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్లు, ఆశ వర్కర్లు బాగా పనిచేయాలని, పేద ప్రజలకు మంచి వైద్యం అందించాలని మంత్రి ఆదేశించారు. మాన్యం చెల్క చౌరస్తా సుందరీకరణతో పాటు, విస్తరించి తీర్చిదిద్దడం జరుగుతున్నదని తెలిపారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మాన్యం చెల్క తో పాటు, చుట్టుపక్కల వార్డుల ప్రజలకు పట్టణ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సొంతంగా 50 లక్షల రూపాయలను పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇవ్వడం పట్ల ఆమె మంత్రిని అభినందించారు. అన్ని సౌకర్యాలతో ఏర్పాటుచేసిన మాన్యం చెల్కపట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొన్ని రకాల పరీక్షలను సైతం ఇక్కడే





చేసుకోవచ్చని, డాక్టర్లు పేద ప్రజల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వైద్యం అందించాలని కోరారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ విద్యతోపాటు, పేద ప్రజలకు వైద్యం అందించేందుకు మంత్రి చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఆస్పత్రికి అవసరమైతే అదనపు సౌకర్యాలు, మెడికల్ ఎక్విప్మెంట్ కు సహకారం అందించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. చుట్టుపక్కల ప్రజలు మెరుగైన వైద్యాన్ని ఈ ఆస్పత్రి ద్వారా పొందవచ్చని, ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది ఆవిధంగా పని చేయాలన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య ఉత్సవాల్లో మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని, ఇక్కడ వివిధ రకాల టెస్టులను చేయడం జరుగుతుందని, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న హెచ్పీవీ వ్యాక్సిన్ ను అందరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడారు. డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ నరసింహారావు నేత, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా టీబి నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, యు పి హెచ్ సి డాక్టర్లు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.




# మానవతా దృక్పథంతో స్పందించి ఓ చిన్నారి భవిష్యత్తుకు భరోసాగా నిలిసిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





**నల్గొండ ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

బుధవారం కనగల్ మండలం జి. చెన్నారం గ్రామానికి చెందిన చంద్రమౌళి కుమార్తె స్వాతిక (10) గతంలో జరిగిన ప్రమాదంలో ఒక కాలును కోల్పోయింది. తన కుమార్తెకు కృత్రిమ కాలు అమార్చాల్సిందిగా, తాను ఉపాధి పొందేందుకు మూడు చక్రాల బండి అందించాలని చంద్రమౌళి జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్ వెంటనే స్పందించిచిన్నారి స్వాతికకు కృత్రిమ కాలు ఏర్పాటుకు సాయం చేసేందుకు అంగీకరించడంతో పాటు, ఆమె తండ్రికి జీవనోపాధి కోసం మూడు చక్రాల బండిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిరుపేదలు నిస్సహాయులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రత్యేకంగా దివ్యాంగుల కు సహాయపడేందుకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. చిన్నారి స్వాతికకు అవసరమైన వైద్య సహాయం అందించి ఆమె సాధారణ జీవనానికి తిరిగి చేరుకునేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.



# ఐకెపి సెంటర్ ప్రారంభించిన సర్పంచ్ వంపు నాగమణి

**కొనుగోలు కేంద్రాలలో ప్రతి రైతు కి గిట్టుబాటు ధర..**

కనగల్ ఏప్రిల్ 08 ( ప్రజాజ్యోతి ):కనగల్ మండలంలోని బోయినపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రం (ఐ కె పి) సెంటర్ ను బుధవారం సర్పంచ్ వంపు



నాగమణి జానయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో దాన్యం విక్రయించడం వలన గిట్టుబాటు ధర అందటమే కాకుండా, క్వింటాకు 500 రూపాయల బోనస్ అందుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.డి.శేఖర్ రెడ్డి, తహసిల్దార్ పద్మ , ఉప సర్పంచ్ భిక్షల మహేష్, ఐకేపీ నిర్వాహకులు, వి బి కె రాణి, కాంగ్రెస్ పార్టీ గానుతుల రాంరెడ్డి, నూనె సైదులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోంది: కవిత

**హైదరాబాద్**

దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చిన సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత (ఖుజఉష్ట్రు) విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని.. లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని భయపడుతున్నారని సెటైర్లు గుప్పించారు. ఈరోజు(బుధవారం) తెలంగాణ జాగృతిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు చేరారు. కండువా కప్పి జాగృతిలోకి కవిత ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు.

**కొత్త రాజకీయాలను పరిచయం చేస్తా..**

రాసి పెట్టుకోండి.. తెలంగాణ భవిష్యత్, చరిత్రను మార్చే రోజు ఏప్రిల్ 25 అవుతోందని కవిత ఉద్ఘాటించారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను ఈ గడ్డకు పరిచయం చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం, పోరాడుతాం, పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. పప్పన్నం తింటాం, ప్రజల మధ్యలో ఉంటామని.. వారితోనే కలిసి పనిచేస్తామని మాటిచ్చారు.

# రబీ ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదు

**రైతును కొనుగోలుదారులు లేదా మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు**

**ఎండలను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలి**

**ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎగుమతి, రైస్ మిల్లల్లో దిగుమతి, హమాలీల సమస్య లేకుండా చూసుకోవాలి**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ, కనగల్ మండలాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం**

నల్గొండ ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి ప్రతినిధి): రబీ ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని రాష్ట్ర



రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతును కొనుగోలుదారులు లేదా మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆయన అధికారులను ఆదేశించారు. బుధవారం మంత్రి నల్గొండ జిల్లా, నల్గొండ, కనగల్ మండలాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అంతేకాక ఇదివరకే ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ముందుగా నల్గొండ మండలం జి. చెన్నారం గ్రామం శివారులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం కనగల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి తనిఖీ చేసి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. లారీల సమస్య ఉన్నట్లు నిర్వాహకులు మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే కాంట్రాక్టర్ తో మాట్లాడి కనగల్ మండల కేంద్రంలో అవసరమైన లారీలు ఏర్పాటు చేయాలని, ఎట్టి పరిస్థితులలో కొనుగోలు చేసిన ధాన్యం ఆగడానికి వీలులేదని, కనగల్ లో 6, జి ఎడవల్లిల్లో 8 లారీలు ఏర్పాటు చేయాలన్నారు.ఎండాకాలమైనందున ధాన్యం తేమ శాతం లో ఎలాంటి ఇబ్బంది లేదని, అలాగే తాలు, తరుగు సమస్య కూడా లేనందున కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని, అవసరమైతే రాత్రి సమయంలో లైట్లు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేసి పంపించాలన్నారు. హమాలీల సమస్య లేకుండా చూసుకోవాలని చెప్పారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రారంభమైందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ తో పాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్, పౌరసరఫరాలు, మార్కెటింగ్, వ్యవసాయ రెవెన్యూ అధికారులందరూ ధాన్యం కొనుగోలును పర్యవేక్షిస్తున్నారని, ట్రాన్స్పోర్ట్ హమాలీలు, ఇతర సదుపాయాల సౌకర్యాల సమస్య లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని మంత్రి వెల్లడించారు. ధాన్యం కొనుగోలు విషయమై రైతులు ఎక్కడ ధర్నాలు చేయాల్సిన అవసరం లేదని, గత ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోలుకు రైతులు ఎంతో ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. ధాన్యం కొనుహులుకై జిల్లాలో ఐకెపి, పిఎసిఎస్ ల ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, నల్గొండ, మిర్యాలగూడ ప్రాంతంలో అత్యధికంగా ధాన్యం వచ్చే ప్రాంతాలలో వీటిని ప్రారంభించినట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైస్ మిల్లర్ల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి, పౌరసరఫరాల మంత్రితో మాట్లాడి పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. అవసరమైతే లైట్లు ఏర్పాటు చేసి రాత్రి సమయంలో కూడా ధాన్యం కొనుగోలు చేసి త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని పునరుద్ఘాటించారు.



ఇందుకుగాను కొనుగోలు కేంద్రాలను రైస్ మిల్లులకు ముందే టాగింగ్ చేయడం జరిగిందని, ప్రతి రోజు ధాన్యం కొనుగోలను పర్యవేక్షించడం జరుగుతున్నదని తెలిపారు. తమది రైతు ప్రభుత్వమని, రైతు పండించిన సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వడం జరిగిందని, దొడ్డు ధాన్యం రేటు కూడా పెంచామని తెలిపారు. ఐకెపి మహిళా సంఘాలకు ధాన్యం నిల్వ ఉంచేందుకు 30 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాముల ను నిర్మిస్తామని అన్నారు. జిల్లాలో ఏఎమ్ఆర్పి కాల్వల ద్వారా ధాన్యం అత్యధికంగా పండించడం జరుగుతున్నదని, ఎస్ఎల్బీసీ పూర్తి అయితే ఇంకా ఎక్కువ ధాన్యం వస్తుందన్నారు. 450 కోట్ల రూపాయలతో ఎంఆర్పి కాలువల లైనింగును చేపట్టడం జరిగిందని, పూర్తిస్థాయిలో కాలువలకు నీరు వస్తే కనగల్ చెరువును నింపుతామని, అధికారులు, మిల్లర్లు రైతులకు సహకరించాలని, ఏ ఒక్క రైతును ఇబ్బంది పెట్టవద్దని, వారం రోజులపాటు రాత్రి, పగలు అందరూ కష్టపడి పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలన్నారు. ఈ విషయంలో రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిరోజు ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్, టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. అనంతరం మంత్రి కనగల్ మండలం జి. ఎడవల్లి, కురంపల్లి లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, జిల్లా సహకార అధికారి పత్యానాయక్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, మండలాల ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, తదితరులు మంత్రి వెంట ఉన్నారు.



# అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్: ఎంపీ లక్ష్మణ్

హైదరాబాద్,

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్ చేస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఉన్నా.. రేవంత్ వైపు గాలి వీచిందని తెలిపారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ లక్ష్మణ్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని ఎవరూ ఊహించలేదన్నారు. తెలంగాణ ప్రజలు తెలివైన వారని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు వచ్చినా.. 38 శాతం ఓట్లు ప్రజలు ఇచ్చారని ఎంపీ లక్ష్మణ్ వివరించారు. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీదే పైచేయి అవుతుందని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. ఒక ఎన్నిక తీసుకుని ఎప్పుడూ అంచనా వేయడం తప్పు అని అభిప్రాయపడ్డారు. మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లు తరువాత.. మొత్తం వన్ సైడేనని అన్నారు. ఇప్పటికే మహిళా బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయనే విషయం ప్రజల్లోకి వెళ్లిందని తెలిపారు. బట్ట కాల్చి మీద వేస్తే.. ప్రజలు అంత అమాయకులు కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చునని చెప్పారు. తమిళనాడులో టీవీకే పార్టీ అధినేత విజయ్ సమావేశాలకు ప్రజలు భారీగా వస్తున్నారని.. కానీ ఆ పార్టీ జస్ట్ 5 లేదా 6 సీట్ల కంటే ఎక్కువ గెలవదన్నారు. తెలంగాణలో హెట్ స్పీచ్ బిల్లు తెచ్చి పకడ్బందీగా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించారని ఎంపీ లక్ష్మణ్ గుర్తు చేశారు. ముస్లింలను రెచ్చగొట్టే వ్యాఖ్యలపై సీఎం రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది హెట్ స్పీచ్ కాదా? అని సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రధాని మోదీ ఏం ఆలోచిస్తారో రెండో వ్యక్తికి కూడా తెలియదన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితీన్ నబీన్‌ను ఎంపిక చేస్తారని ఎవ్వరూ ఊహించలేదని తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ నిలబడడం అంతా ఈజీ కాదని చెప్పారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు ఎవ్వరూ సమాధానం చెప్పడం లేదన్నారు. అయితే కవిత ప్రస్తుతం ప్రస్తావిస్తున్న అంశాలు.. ఆమె బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడే మాట్లాడి ఉంటే బాగుండేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

# కాళేశ్వరం, దేవాదుల నిర్వహణపై హరీశ్ సీరియస్.. మంత్రి ఉత్తమ్‌కు లేఖ

హైదరాబాద్,

కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి హరీశ్ రావు( తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి బహిరంగ లేఖ రాశారు. కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల్లోని భారీ మోటార్లను నిబంధనలకు విరుద్ధంగా పదే పదే ఆన్, ఆఫ్ చేస్తూ అశాస్త్రీయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పంపులు, మోటార్లు పాడైపోయేలా కావాలనే ఇలాంటి కుట్ర జరుగుతోందని ఆరోపించారు. భారీ నీటి పారుదల మోటార్లు నిరంతరాయంగా నడిచేలా డిజైన్ చేసినవని, వాటిని ఇష్టానుసారం స్టార్ట్-స్టాప్ చేస్తే తీవ్ర నష్టం తప్పదన్నారు. ఇలా పదే పదే ఆపడం వల్ల వైబ్రేషన్స్ వచ్చి పంపులు, ఇంప్లర్స్, మోటార్లు పాడైపోయే ప్రమాదం ఉందన్నారు.

# సైలెన్సర్లు మార్పడి చేసి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు..

## అధిక శబ్దం కలిగించే 72 ద్విచక్ర వాహనాల మాడిఫైడ్ సైలెన్సర్స్ ధ్వంసం

## జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్

## జిల్లా ప్రజలు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసుల సూచన

నల్గొండ ఏప్రిల్ 08, (ప్రజా జ్యోతి):

బుధవారం నల్లగొండ పట్టణ కేంద్రంలోని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనల అమలు మరియు శబ్ద కాలుష్య, వాయు కాలుష్యం నియంత్రణలో భాగంగా పర్యావరణ రక్షణ కొరకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది. జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు గత కొన్ని రోజులుగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ, ద్విచక్ర వాహనదారులు మాడిఫైడ్ సైలెన్సర్లు ఉపయోగించి అధిక శబ్దాలతో సౌండ్ పొల్యూషన్ సృష్టిస్తూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో సుమారు 72 ద్విచక్ర వాహనాల మాడిఫైడ్ సైలెన్సర్లను గుర్తించి వాటిని తొలగించి, నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ కూడలి వద్ద అడిషనల్ ఎస్పి రమేష్ ఆధ్వర్యంలో రోడ్ రోలర్ ద్వారా ధ్వంసం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పి మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు కంపెనీ ద్వారా అందించిన ఒరిజినల్ సైలెన్సర్లను మాత్రమే వినియోగించాలని సూచించారు. సైలెన్సర్లలో అనుమతి లేకుండా మార్పులు చేసి అధిక శబ్దం కలిగించే విధంగా ఉపయోగిస్తే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే తిరిగి మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగించినట్లయితే, అట్టి వాహనదారుల డ్రైవింగ్ లైసెన్సును రద్దు చేసి, వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దం కలిగించే సైలెన్సర్లను వినియోగించే వారిపై జిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటూ, ఇలాంటి ప్రత్యేక డ్రైవ్స్‌ను కొనసాగిస్తారని తెలిపారు. జిల్లా ప్రజల సురక్షిత ప్రయాణం మరియు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. అలాగే ఎవరైనా అధిక శబ్దం కలిగించే మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగిస్తున్నట్లు గమనించినట్లయితే, సమీప పోలీసు అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,టూ టౌన్ సీఐ రాఘవ రావు ,ట్రాఫిక్ సిఐ మహాలక్ష్మయ్య,
వాన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ ఎస్. ఐ సైదులు,రూరల్ ఎస్.ఐ సైదా బాబు, కనగల్ ఎస్. ఐ రాజీవ్ రెడ్డి,మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





